క్లుప్తంగా

విద్యుత్ స్తంభాలకు బాలినేని భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని

కొత్తపట్నం: కొత్తపట్నంలో నెల రోజుల నుంచి జరుగుతున్న ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం టెంకాయలు కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్డు వెడల్పు చేయడానికి అందరూ సహకరిస్తున్నారని బాలినేనికి స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తంబి కాంతారావు, బండి శ్రీను, కట్టా శేఖర్, తంబి సురేష్, గొరవరపు శివాజీ, రామలింగం సుధాకర్‌రెడ్డి, మరపాల సుధాకర్ రెడ్డి, మోటుపల్లి బాబు, పెద్ది కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లకు అండగా జగనన్న ప్రభుత్వం



మంత్రి నాగార్జునను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

నాగులుప్పలపాడు: దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పాస్టర్లకు జగనన్న ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. నాగులుప్పలపాడులో బుధవారం నిర్వహించిన మండల స్థాయి పాస్టర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం చాలా గొప్పదని ప్రశంసించారు. తాను ఎల్లప్పుడూ పాస్టర్ల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా మండల పాస్టర్ల సంఘం తరఫున మంత్రి నాగార్జునను సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిషప్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, నలమలపు కృష్ణారెడ్డి, కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి కరపత్రాలు ఆవిష్కరించిన ఎంపీ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీ మాగుంట

ఒంగోలు మెట్రో: స్థానిక ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో ఈ నెల 16వ తేదీ రథసప్తమి పండుగ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల కరపత్రాలను బుధవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, అతని తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా ప్రసన్న చెన్నకేశవస్వామికి సప్త వాహనాలపై నగరోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామివారి రథాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సొంత నిధులతో తయారు చేయించి దేవస్థానానికి బహూకరించారన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

కార్యాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఈఓ

మద్దిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఈఓ సీహెచ్ హనుమంతరావు బుధవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు చేయాల్సిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ సమయానికి ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల గురించి విచారించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుగుణమ్మ, కార్యాలయ ఏఓ సీహెచ్‌వీ సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ అథ్లెటిక్స్‌కు హెడ్‌కానిస్టేబుల్



పోటీలకు ఎంపికైన విజయభాస్కర్

చీమకుర్తి: సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దాసరి విజయ భాస్కర్ అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియన్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ విభాగంలో విజయభాస్కర్ తన ప్రతిభ చాటారు. లాంగ్ జంప్‌లో బ్రాంజ్ మెడల్, ట్రిపుల్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించడంతో త్వరలో ఆస్ట్రేలియా సిడ్నీలో జరగనున్న ఇంటర్నేషనల్ వరల్డ్ మాస్టర్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్‌కు కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



గుండమాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



అల్లూరులో సమావేశానికి భారీగా హాజరైన కార్యకర్తలు

- పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తా
- అల్లూరు, గుండమాలలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: ప్రతి వైఎస్సార్ సీపీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఒంగోలు నియోజకవర్గానికి ఈశాన్య మూలన ఉన్న గుండమాల, అల్లూరు గ్రామాల్లో బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ తాను నామినేషన్ వేసిన ప్రతిసారీ అల్లూరు నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టేవాడినని తెలిపారు. అదేవిధంగా ఈసారి కూడా ఇక్కడి నుంచే కార్యకర్తల సమావేశాలు ప్రారంభించినట్లు చెప్పారు. గుండమాల, అల్లూరు గ్రామాల్లో 700 మంది కార్యకర్తలు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అల్లూరు గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అడిగారని, సమస్యను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. సీఎం చెప్పిన విధంగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలు వచ్చినా సంక్షేమ పథకాలు ఆగకుండా అమలు చేయడం జరిగిందన్నారు. అల్లూరు గ్రామంలో 650 ఓట్ల మెజార్టీ వచ్చేదని, దానిని ఈసారి 1000కి తీసుకురావాలని కోరారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు డ్వాక్రా బిల్డింగ్ అడిగారని, స్థలం చూసుకుంటే రేపే ప్రారంభిస్తామని తెలిపారు. గుండమాల గ్రామంలో ఆక్వా రైతులకు విద్యుత్ లేని పరిస్థితుల్లో 12 లక్షలతో విద్యుత్ లైన్ వేయడం జరిగిందన్నారు. ఇళ్ల పట్టాలు లేని వారికి భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇస్తామన్నారు. ఆక్వా రైతులకు భూమి ఆన్‌లైన్ కూడా చేస్తామని చెప్పారు. జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అల్లూరు గ్రామానికి రూ.60 కోట్లతో సంక్షేమ పథకాలు, రూ.100 కోట్లతో గ్రామాభివృద్ధి చేసినట్లు వివరించారు. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వీరేపల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లలో ఏ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత అల్లూరు గ్రామంలో 396 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎంత మేలు జరిగింది.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎంత మేలు జరిగిందనే వివరాలను ప్రతి వ్యక్తికి కార్యకర్తలే చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుసుకుర్తి ఆదెన్న, ఏఎంసీ చైర్మన్ పిచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ తాటిపర్తి సుబ్బారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బాజీ, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రవి, అల్లూరు, గుండమాల సర్పంచ్‌లు నంబూరి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పురిణి వెంకట్రావు, కారాని జయరావు, వర్మ, కారాని రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధే అజెండాగా ముందడుగు

- మహిళా రక్షణకు, సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట
- ప్రతి క్షణం ప్రజలకు అండగా ఉండేందుకు మేము సిద్ధం
- రాబోయే ఎన్నికల్లో వాసన్న గెలుపులో అందరం భాగస్వాములం అవుదాం
- 'మహిళలతో మమేకం, స్త్రీ శక్తితో శచీదేవి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన బాలినేని శచీదేవి



మహిళలతో మాట్లాడుతున్న బాలినేని శచీదేవి

ఒంగోలు: అభివృద్ధే అజెండాగా ముందడుగు వేస్తున్నామని, ఇదే ఒరవడితో మరింత అభివృద్ధి చేసేందుకు తమకు అవకాశం కల్పించాలని మహిళలను ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి కోరారు. 'మహిళలతో మమేకం..స్త్రీ శక్తితో శచీదేవి' అనే కార్యక్రమాన్ని స్థానిక 28వ డివిజన్‌లో బుధవారం ఆమె ప్రారంభించారు. నగర మేయర్ గంగాడ సుజాత, స్థానిక కార్పొరేటర్ నీలంరాజు సరోజ, వైఎస్సార్ సీపీ మహిళా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శచీదేవి మాట్లాడుతూ అన్నా.. అని పిలిస్తే ఆదుకునేందుకు వాసన్న ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. పేదల పట్ల ఆయనకు మంచి మనసుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారన్నారు. ప్రైవేటు వైద్యం భారంగా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఒంగోలు రిమ్స్‌లో అధునాతన వైద్య సేవలు సైతం ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. కరోనా సమయంలో ఎలాంటి భేదం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకోవాలనే ఉద్దేశంతో తాము కరోనాకు గురైనాగానీ ఏమాత్రం వెనకాడకుండా జనంతోనే ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలంతా మంచి మనసుతో రాబోయే ఎన్నికల్లోనూ బాలినేనిని ఆశీర్వదించాలని కోరారు. మహిళా రక్షణకు, మహిళా సాధికారతకు సీఎం జగన్ పెద్ద పీట వేశారన్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం మహిళలకు 50 శాతం కేటాయించి రాజకీయంగా ఎదిగేందుకు దోహదపడ్డారన్నారు. అదే విధంగా మహిళల పేరుమీద ఇళ్లపట్టాలిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఒక మంచి దృక్పథంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా, ఇక్కడ వాసన్నను ఎమ్మెల్యేగా చేసుకోవడం ద్వారా మాత్రమే మంచిని స్వాగతించగలుగుతామని బాలినేని శచీదేవి అన్నారు. ప్రతి ఒక్క మహిళా చేయూతనివ్వాలని కోరారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు కారంశెట్టి రామ పుష్పలత, వేమూరి భవాని, తాడి కృష్ణలత, గండు ధనలక్ష్మి, ఎండేటి పద్మావతి, పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ జిల్లెళ్లమూడి రమాదేవి, తెలుగు అకాడమీ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, మాతాశిశు వైద్యశాల డైరెక్టర్ సాధం విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి చింతగుంట్ల సువర్ణ, బేతపూడి రాజేశ్వరి, అగ్రి కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, తూము పద్మ, బత్తుల ప్రమీల, శేషమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే బాలినేని ఆశీర్వచనాలు





ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఒంగోలులోని పాటిబండ్ల గోపాలస్వామి కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కె.పుల్లారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులకు ఆశీసులు అందించారు. అదేవిధంగా స్థానిక విష్ణుప్రియ కళ్యాణ మండపంలో ఆర్.వేణుగోపాల్‌రెడ్డి కుమార్తె వివాహానికి వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ రీజినల్ కో ఆర్డినేటర్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి హాజరైన బాలినేని.. నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి వెంట పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. – ఒంగోలు



కొత్తపట్నం: వైఎస్సార్ సీపీ నాయకుడు బొద్దు సుబ్బారావు కుమార్తె జోత్స్న, నాగార్జున వివాహ వేడుకకు బుధవారం అల్లూరులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులంతా ఇష్టంగా చదవాలి



బాలలతను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, హెచ్‌ఎం

ఒంగోలు రూరల్: విద్యార్థులంతా ఇష్టంగా చదివినప్పుడే ఆ చదువుకు అర్థం ఉంటుందని సీఎస్‌బీ, ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, ఉలిచి వాసి మల్లవరపు బాలలత అన్నారు. బుధవారం ఆమె ఉలిచి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా ఘనంగా సన్మానించారు. ఉలిచి జెడ్పీ హైస్కూల్లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చుంచు రామకృష్ణ, మదన్‌మోహన్, లక్ష్మీనారాయణ, రవీంద్ర, ఆదిశేషయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు



సరస్వతీ శిశు మందిరంలో సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు

ఒంగోలు మెట్రో: పరాశక్తి సరస్వతి అధిష్టాన దేవతగా ఆవిర్భవించిన రోజు మఘశుద్ధ పంచమి వసంత పంచమి సందర్భంగా బుధవారం నగరంలోని అమ్మవారి ఆలయాల్లో అమ్మవారి మూలవిరాట్లను సరస్వతీదేవిగా అలంకరించి పూజలు చేశారు. స్థానిక బాలాజీరావుపేట కనకదుర్గాదేవి, మంగమూరురోడ్డు గాయత్రి మందిరంలో పంచముఖ గాయత్రి, లాయర్‌పేట షిరిడీ సాయిబాబా మందిరంలో రాజరాజేశ్వరి అమ్మవారు, కొత్తపట్నం బస్టాండ్, నల్లూరి నర్సింగ్ హోం దగ్గరున్న మహాలక్ష్మి, రంగారాయుడు చెరువు దగ్గరున్న కంచి కామాక్షమ్మ అమ్మవార్లకు సరస్వతీదేవి అలంకరణలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిన్నారులతో సామూహిక అక్షర మహోత్సవం...

ఒంగోలు ఉత్తర బైపాస్ రోడ్డులోని సరస్వతీ శిశు మందిరంలో ఒంగోలు గాయత్రీ పరివారిచే 150 మంది చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. శిశు మందిరం నిర్వహణలో ఉదయం విఘ్నేశ్వరపూజ, గాయత్రి హోమం, సరస్వతీదేవి అష్టోత్తరం పూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర సరస్వతి అమ్మవారి కుంకుమ సరస్వతీదేవి ప్రతిమను చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయి కుమార్, పులివర్తి మాలకొండయ్య, చలువాది హనుమంతరావు, వెంకట్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి విద్యా కేంద్రంలో...

స్థానిక అంజయ్య రోడ్డులోని ఆంధ్రకేసరి విద్యా కేంద్రం ఆవరణలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి గణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వేద పురోహితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అచలానంద ఆశ్రమం పూజ శ్రీ పరిపూర్ణ సిద్దానంద స్వామి, చిన్మయ్య మిషన్ పూజ శ్రీ సత్యాత్మానంద స్వామి, విద్యా కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి అలిగి తిరుపతి వెళ్తుండగా...

- మహిళను తల్లిదండ్రులకు అప్పగించిన ఒంగోలు రైల్వే పోలీసులు



మౌనిక, ఆమె పిల్లలతో రైల్వే సీఐ

ఒంగోలు టౌన్: మెట్టినింట భర్త వేధింపులు, పుట్టినింట తల్లిదండ్రుల నిరాదరణ.. చివరికి ఆ మహిళ తన ఇద్దరు బిడ్డలతో ఇల్లు వదిలింది. తిరుపతి వెళ్లేందుకు రైలెక్కింది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఆమెను సురక్షితంగా ఇంటికి చేర్చారు. రైల్వే పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామానికి చెందిన కోనకంటి మౌనిక తన భర్త వేధింపులు తట్టుకోలేక తన ఇద్దరు పిల్లలతో కలిసి కొద్ది రోజుల క్రితం పుట్టింటికి చేరింది. ఆమెకు పుట్టింట్లో కూడా నిరాదరణ ఎదురైంది. ఎలాగైనాసరే సొంతంగా జీవించాలనుకున్న మౌనిక.. పిల్లలతో కలిసి బుధవారం తెల్లవారుజామున ఇల్లొదిలి వచ్చేసింది. తిరుపతి వెళ్లేందుకు పద్మావతి ఎక్స్‌ప్రెస్ ఎక్కింది. ఉదయం కూతురు ఇంట్లో లేకపోవడం గమనించిన తల్లిదండ్రులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించిన వరంగల్ పోలీసులు.. మౌనిక పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కడం గమనించారు. వెంటనే ఒంగోలు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే సీఐ శ్రీకాంత్‌బాబు తన సిబ్బందితో పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న మౌనిక, ఆమె పిల్లలు దేవాన్ష్ (5) రియాన్ష్ (18 నెలలు)ని గుర్తించి ఒంగోలులో దించి వారికి తగిన రక్షణ కల్పించారు. వెంటనే వరంగల్ పోలీసులకు సమాచారం అందిచడంతో మౌనిక తండ్రి రవి మధ్యాహ్నానికి ఒంగోలు చేరుకుని కూతురిని, మనవరాళ్లను తీసుకెళ్లారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

మండల అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు

- నాగులుప్పలపాడు మండల సర్వసభ్య సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన నాగులుప్పలపాడు మండల సర్వసభ్య సమావేశానికి మంత్రి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పలు గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి పనులు, అధికారుల సమన్వయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగులుప్పలపాడు మండలం రాజకీయంగా అభివృద్ధి చెందిన మండలమని, ఇక్కడి పరిస్థితులకు తగినట్లు నాయకులను సమన్వయం చేసుకుని గ్రామాలు, మండలం అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. అలాగే, ప్రభుత్వం తరఫున గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు అందించి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. అనంతరం వివిధ శాఖలపై జరిగిన సమీక్షలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంచి నాయకుడిని కోల్పోయాం

- గృహసారథి వంశీకృష్ణ మృతదేహానికి మంత్రి మేరుగు నాగార్జున నివాళులు



వంశీకృష్ణ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

మద్దిపాడు: వైఎస్సార్ సీపీ ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ గృహసారథి రావులపల్లి వంశీకృష్ణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం అర్ధరాత్రి త్రోవగుంట సమీపంలో జరిగిన ప్రమాదంలో వంశీకృష్ణ మృతి చెందారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన రూరల్ పోలీసులు.. మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించగా, బుధవారం సాయంత్రం ఆయన మృతదేహానికి మంత్రి మేరుగు నాగార్జున ఇనమనమెళ్లూరు వెళ్లి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వంశీకృష్ణ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, ఇనమనమెళ్లూరు ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు సచివాలయాలు, ఆర్‌బీకేల ప్రారంభోత్సవం

- బాలినేని, మేరుగు, బూచేపల్లి చేతుల మీదుగా..
- రూ.2 కోట్లతో పొగాకు గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన



నేడు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సచివాలయం, ఆర్‌బీకే భవనాలు

చీమకుర్తి: మండలంలోని కూనంనేనివారిపాలెం, గోనుగుంట, రామచంద్రాపురం గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన సచివాలయాల భవనాలను గురువారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగు నాగార్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... కూనంనేనివారిపాలెంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య భవనంతో పాటు బీసీ కమ్యూనిటీ హాలును దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మించారు. దాన్ని ప్రారంభించడంతో పాటు కూనంనేనివారిపాలెంలో నూతనంగా రూ.2 కోట్లతో మంజూరై నిర్మించనున్న పొగాకు గోడౌన్‌కు శంకుస్థాపన కూడా చేయనున్నారు. వాటితో పాటు గోనుగుంట, రామచంద్రాపురం గ్రామాల్లోని సచివాలయం, ఆర్‌బీకే, ఆరోగ్య భవనాలను, రామచంద్రాపురం వద్ద రూ.50 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని కూడా ప్రారంభిస్తారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని పమిడి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

పిల్లలంతా జగన్ మామ రుణం తీర్చుకోవాలి

- ఒంగోలు బండ్లమిట్ట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం కృష్ణకుమారి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న హెచ్‌ఎం కృష్ణకుమారి

ఒంగోలు టౌన్ : పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువూ ఆగిపోకూడదన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తున్నారని ఒంగోలులోని బండ్లమిట్ట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.కృష్ణకుమారి అన్నారు. బుధవారం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల ప్యాడ్లు, పెన్, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కృష్ణకుమారి ప్రసంగిస్తూ... జగనన్న మనసులో ఏ దేవుడు వచ్చాడో తెలియదుగానీ.. నిరుపేద పిల్లలందరికీ చదువుకునే అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. పిల్లలందరికీ జగనన్న మేనమామ అని, ప్రతిఒక్కరూ మేనమామ రుణం తీర్చుకోవాలని కోరారు. దాంతో విద్యార్థినులంతా థ్యాంక్యూ సీఎం జగన్ మామ అంటూ చప్పట్లు కొట్టి అభినందించారు. ఉన్నత చదువుల కోసం ల్యాప్‌టాప్ ఇచ్చారని, విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. డిజిటల్ విద్యతో మంచి భవిష్యత్తు ఉందని, మాజీ రాష్ట్రపతి అబుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకుని రాణించాలని కోరారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని, సులువుగా విజయం సాధించవచ్చని దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చెప్పారు. కార్యక్రమానికి సోషల్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, బహుజన ఉద్యోగులు, అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ సాలార్, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మున్వర్, గొల్లపూడి రవి కుమార్, జడా శ్రీనివాసరావు, నత్తల శ్రీనివాసరావు, నేరేళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సయ్యద్ మస్తాన్‌బీ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.